జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



ఖమ్మం
బుధవారం | 12 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 6

## అభివృద్ధి నిరూపించటానికి
# బహిరంగ చర్చకు సిద్ధమా ?

బిఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరిన ఎమ్మెల్యే మట్టా రాగమయి.



2

## పోలింగ్ సిబ్బంది మొదటి దశ
# ర్యాండమైజేషన్ పూర్తి

### గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది మొదటి దశ
### ర్యాండమైజేషన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జిల్లాలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి ఆన్ లైన్ ద్వారా పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలో 577 గ్రామ పంచాయతీలు, 5266 వార్డుల పరిధిలో మొత్తం 5284 పోలింగ్ కేంద్రాలలో గ్రామ పంచాయతీ

మిగతా 2 లో..





## మాట నిలబెట్టుకున్న
# మంత్రి తుమ్మల



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

గత సెప్టెంబర్ 1 న మున్నేరు వరద ఉధృతి కి దెబ్బతిన్న హై లెవల్ బ్రిడ్జి బ్రిడ్జి స్పాన్స్ పక్కకు జరగడం తో నిలిచిన రాకపోకలు మరమ్మత్తు లు పూర్తయిన బ్రిడ్జి పరిశీలించిన మంత్రి తుమ్మల మంత్రి తుమ్మల కామెంట్స్. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మున్నేరు వరదలతో ప్రకాశ్ నగర్ హై లెవల్ బ్రిడ్జి దెబ్బతింది. 9 స్పాన్స్ దెబ్బతినడం వల్ల రాకపోకలు నిలిపివేత ఆధునిక టెక్నాలజీ తో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో డిస్ ప్లేస్ అయిన స్పాన్స్ యథాతథ స్థితిలో ఉంచారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కు వచ్చే రైతాంగం కు ప్రకాశ్ నగర్ బ్రిడ్జి కీలకంరేపటి నుంచి రాకపోకలు ప్రారంభమవుతాయి అన్నారు.



## వృద్ధ దంపతుల
# ఆత్మహత్య

తాడుతో భార్యకు ఉరివేసి, అనంతరం భర్త ఆత్మహత్య

గుంటూరు జిల్లా నరసరావుపేట చెందిన వ్యక్తులుగా గుర్తింపు



2 లో

## ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు
# కఠిన చర్యలు

రాష్ట్ర, జిల్లా సరిహద్దులో ఐదు చెక్ పోస్టులు ఏర్పాటు నిరంతరం పర్యవేక్షణ

పోలీసు, భూగర్భ జల, మైనింగ్ శాఖల అధికారులతో పోలీస్ కమిషనర్ సమావేశం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులను ఆదేశించారు. అదనపు డీసీపీలు నరేష్ కుమార్ , ప్రసాద్ రావు తో కలిసి అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ అధికారి సాయినాథ్, భూగర్భ జల శాఖ అసిస్టెంట్ అధికారి రమేష్ ఇతర అధికారులతో మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతాలలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని వాగులు, నది పరివాహక ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. చెక్ పోస్టుల ద్వారా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ

మిగతా 2 లో..

## ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు

# కఠిన చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

ఉంచాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారులంతా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. మైనింగ్ అధికారులు పోలీసు శాఖ వారి సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని ఆదేశించారు.జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్థానం, అలాంటి ఉల్లంఘన, అక్రమాలపై కేసులు నమోదు చేయాలని అన్నారు. ప్రదాన నిర్వాహకుల పేర్లను తప్పకుండా బయటకు తీసుకురావాలి. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో



ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు..కారేపల్లి- కోతా లింగాలా క్రాస్ రోడ్ ముదిగోండ -వల్లాబి బోనకల్- వత్సవాయి మధిర టౌన్- అత్కూర్ క్రాస్ రోడ్ సతుపల్లి టౌన్- గంగారామ్ రింగ్ సెంటర్ చెక్ పోస్టులలో మైనింగ్ స్టాఫ్ తో పాటు పోలీస్ సిబ్బంది 3 షిఫ్టులలో 24 గంటలు పనిచేస్తాయని పోలీస్ కమిషనర్ వివరించారు.

## అంబేద్కర్ కాలనీ వాసులకు సంఘీభావం తెలిపిన డాక్టర్ మట్టా.



**సత్తుపల్లి ఫిబ్రవరి11 ప్రజా జ్యోతి.**

మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో గల అంబేద్కర్ నగర్ వాసులు సైలుబంకర్ కాలుష్యం వల్ల వారి ఆరోగ్యాలు రోజురోజుకీ క్షీణించిపోతూ, ఎంతోమంది చనిపోతుండగా సోమవారం నుండి దీక్ష కొనసాగిస్తున్నారు. మంగళవారం ఈ దీక్షకు కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర సైలో బంకర్ ను ఇక్కడ పెట్టకుండా 2 కిలోమీటర్ల దూరంలో పెడితే ఈ రోజు ఈ ప్రజలకు ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. మొదటిగా ఎమ్మెల్యే మట్టా రాగమయి అసెంబ్లీలో ప్రస్తావించింది సింగరేణి బాధితులు గురించేనని గుర్తు చేశారు. సైలో బంకర్ వల్ల పొల్యూషన్ ఎలా కంట్రోల్ చేస్తారు,పది రోజుల్లో గ్రామస్తులకు ఇష్ట ప్రకారం వారికి ఇష్టం లేకుండా ఏమీ జరగదు అని వివరణ ఇవ్వాలని అధికారులను అడిగారు. ఇదే విషయాన్ని కలెక్టర్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి తెలియజేశారని వారు కూడా సీఎం దృష్టికి తీసుకెళ్లి స్వయంగా నేనే వచ్చి పరిశీలిస్తానని మంత్రి అన్నారు. సింగరేణి అధికారులు కనీసం గ్రామాల్లో నీరు కూడా చల్లటం లేదని,రోజు రోజుకి పొల్యూషన్ పెరిగిపోతుంది, ఇటీవల అనారోగ్యానికి గురైన ఓ వ్యక్తి సెల్ఫీ వీడియో పెట్టి నేను చనిపోతున్నానని, చనిపోయినా సింగరేణి అధికారులకు స్పందన లేదని అన్నారు. మమ్మల్ని నమ్ముకున్న ప్రజలకు కచ్చితంగా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సింగరేణి అధికారులు ఉన్నారు.

## రైతులు అధిక లాభం వచ్చేలా వ్యవసాయ సాగు చేయాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఉన్న భూమి వనరుల నుంచి రైతులు అధిక ఆదాయం సంపాదించేలా వ్యవసాయ సాగు చేయాలని, అధునాతన పద్ధతులను పాటించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ముదిగొండ మండలం గోకినేపల్లి గ్రామంలో పర్యటించి రైతులతో వివిధ అంశాలపై ముచ్చటించారు. రైతు రుణమాఫీ, సన్న రకం వడ్లకు బోనస్, ఇతర సమస్యలపై రైతుల వెంబటి పంట పొలాల్లో బురదలో చెప్పులు లేకుండా నడుస్తూ కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, 2 లక్షల రూపాయల వరకు రుణాలు ఉన్న లక్ష 34 వేల మంది రైతుల వరకు ఖమ్మం జిల్లాలో రుణమాఫీ జరిగిందని, ఆధార్ కార్డు వివరాల నమోదు, బ్యాంకు సాంకేతిక కారణాల వల్ల కొంత మందికి రుణమాఫీ అందలేదని, సంబంధిత రైతుల జాబితా ప్రభుత్వానికి పంపామని అన్నారు. జిల్లాలో సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి బోనస్ క్రింద దాదాపు 140 కోట్లు చెల్లించామని కలెక్టర్ తెలిపారు. సన్న రకం ధాన్యం పెండింగ్ బోనస్ వివరాలను రైతుల వారిగా ట్రాక్ చేయాలని, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో సంప్రదిస్తూ త్వరలో రైతులకు పెండింగ్ బోనస్ చెల్లిస్తామని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులు కొత్తగా నమోదు చేసుకునేందుకు ఇప్పుడు అవకాశం లేదని, ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రభుత్వ నిర్ణయం ప్రకారం అవకాశం వస్తే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పట్టాదార్ పాస్ పుస్తకం లో భూమి తక్కువగా నమోదయిందని తెలుపగా, ఎంజాయ్మెంట్ సర్వే చేసి సమస్య పరిష్కారానికి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతుల బ్యాంకు వివరాలు సరిగ్గా నమోదు కాలేదని పంపినప్పటికి బ్యాంకులలో పెండింగ్ ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ వెంటనే సంబంధిత రైతుల వివరాలను సవరించి దరఖాస్తులను బ్యాంకు మేనేజర్ లు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, లీడ్ బ్యాంకు మేనేజర్ కు ఫోన్ చేసి ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేసే రైతు రుణ మాఫీ, సన్న రకం ధాన్యం బోనస్, రైతు సంక్షేమ పథకాల డబ్బులు ఎట్టి పరిస్థితుల్లో ఇతర రుణాల క్రింద జమ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.గ్రామంలో 3 వేల జనాభాకు ఒకే స్మశాన వాటిక ఉందని, మరో స్మశాన వాటిక ఏర్పాటుకు గ్రామ పంచాయతీ తీర్మానం చేసి పంపాలని, తప్పనిసరిగా మంజూరు చేస్తామని కలెక్టర్ అన్నారు. ఎటువంటి పంటలు సాగు చేస్తున్నారు, విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయా వంటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పెద్ద రైతులతో ఇతర రైతులకు సాగు పద్ధతులు, వ్యవసాయ అధికారుల తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో అమలు అవుతున్న పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. పాల దిగుబడి వచ్చే విధంగా చూడాలని, పాలల్లో కొవ్వు శాతం అధికంగా వచ్చేలా పశువులకు మేత వేయాలని కలెక్టర్ తెలిపారు. పంట పొలాలకు వెళ్లే విధంగా రెండు మట్టి రోడ్లను వేస్తామని, తర్వాత డాంబర్ రోడ్డు వేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏ.ఓ., ఏ.ఈ.ఓ. లు, రెవిన్యూ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ సిబ్బంది మొదటి దశ

# ర్యాండమైజేషన్ పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ప్రిసైడింగ్ అధికారి, ఓ.పి.ఓ. లతో పోలింగ్ బృందాలను 20 శాతం బఫర్ తో కలిపి ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఖమ్మం జిల్లాలో మొత్తం 6349 మంది పోలింగ్ అధికారులు, 7898 ఓ.పి.ఓ. లను ఆన్ లైన్ సాఫ్ట్ వేర్ వినియోగించుకొని పారదర్శకంగా మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ ఎన్నికల కమీషన్ కేటాయించిన ఎన్నికల పరిశీలకుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, అర్డిఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, జెడ్పి డిప్యూటీ సి.ఈ.ఓ. నాగ పద్మజ, డి.ఎల్.పి.ఓ. రాంబాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ దంపతుల బలవన్మరణం.

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

వృద్ధ దంపతులు బలవన్మరణానికి పాల్పడిన ఘటన మంగళవారం రాత్రి స్థానిక వేణుగోపాల్ నగర్ బ్యాంక్ కాలనీలో చోటు చేసుకుంది.. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా నరసరావుపేటకు చెందిన నరసింహారావు(65) కోటమ్మ (58) గత ఆరేళ్లుగా ఖమ్మం నగరంలో నివాసం ఉంటున్నారు. నరసింహారావు పలు హొటలలో వంట మేస్త్రి గా పనిచేశాడు. ఇటీవల కొంతకాలంగా దంపతులు అనారోగ్య సమస్యలతో, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలుస్తోంది. అయితే మంగళవారం రాత్రి నరసింహారావు భార్య కోటమ్మ ను తాను నివాసం ఉంటున్న పై పోర్షన్ లోని ఓ గదిలో సన్నటి తాడుతో ఉరివేసి అనంతరం తాను కూడా చేయని కోసుకున్నాడు, అయినా చనిపోనేమోనని కారణంతో భార్యకు ఉరివేసిన తాడుతోనే తాను కూడా ఉరి వేసుకున్నాడు. ఇది గమనించిన స్థానికులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఖమ్మం టూ టౌన్ బాలకృష్ణ క్లూస్ టీమ్ రప్పించి విచారణ చేపట్టారు. అనంతరం అన్నం సేవా ఫౌండేషన్ కు సమాచారం అందించడంతో అన్నం శ్రీనివాసరావు తన టీం తో మృతదేహాలను ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై ఖమ్మం టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వృద్ధులకు చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మట్టా.

### చర్చ్ వార్షికోత్సవ సందర్భంగా చీరలు పంపిణీ.

**సత్తుపల్లి ఫిబ్రవరి11 ప్రజా జ్యోతి.**

పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో గల క్రీస్తు సంఘం ప్రార్థనా మందిరం 33వ వార్షికోత్సవం సందర్భంగా ప్రార్థన శిబిరాలు మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విశిష్ట అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె వృద్ధులకు క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో చీరలను వృద్ధులకు సుమారు 50మంది కి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో రాను రాను మత,కుల పిచ్చి పెరిగిపోతుందని, పార్టీలతో సంబంధం లేకుండా ఏ ప్రభుత్వం అయితే నిరుపేదలకు అండగా ఉంటూ, క్రైస్తవులకు అండగా ఉంటుందో ఆ పార్టీకే గౌరవం మర్యాదలు అందించండి. మేము పార్టీలో ఉన్నా లేకపోయినా జీవితాంతం ప్రజల కోసం సేవ చేస్తామని,ప్రజలకు అండగా ఉంటామని అన్నారు. క్రీస్తు సంఘం తరఫున నిరుపేద వృద్ధులకు చీరల పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.



# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

## నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన : సండ్ర







**కల్లూరు ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి):**
కల్లూరు పట్టణం,మండలం లోని మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య పలు కుటుంబాలను పరామర్శించారు.బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డా.లక్కినేని రఘు కి ఇటీవల కంటి శాస్త్ర చికిత్స జరుగగా మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య వారి నివాస గృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని కాంక్షించారు.కల్లూరు పట్టణానికి చెందిన రిటైర్డ్ చౌకిదార్ మహమ్మద్ మౌలానా తనయుడు మజహరుద్దీన్ వివాహం జరుగగా వారి నివాస గృహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.సంజీవయ్య నగర్, అంబేద్కర్ నగర్ కు చెందిన పంచాయతీ సెక్రెటరీ జీనుగు సీతారాములు,ఆర్టీసీ రిటైర్డ్ కండక్టర్ మెండ్రు కుటుంబరావు పలు అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందగా సండ్ర వెంకటవీరయ్య వారి నివాస గృహాలకు వెళ్లి చిత్ర పటాలకు నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కోతమిల్లు ఏరియా లోని ఇటీవల మృతి చెందిన లస్కర్ షేక్ జానిమియా,రైస్ మిల్ డ్రైవర్ గౌస్ పాషా,షేక్ బుజ్జన్న ల కుటుంబాలను సండ్ర పరామర్శించి వారి చిత్ర పటాలకు నివాళు లు అర్పించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.కల్లూరు మండలం, కప్పలబందం గ్రామానికి చెందిన కర్నాటి చిన్న హనిమిరెడ్డి,ఎస్సీ కాలనికి చెందిన ఆదూరి బిక్షాలు ఇటీవల మృతి చెందగా వారి నివాస గృహాలకు వెళ్ళి చిత్ర పటాలకు నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయా కార్యక్రమాలలో మాజీ జెడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్,ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు,బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ,సీనియర్ నాయకులు మేకల కృష్ణ,మాజీ మండల కో ఆప్షన్ షేక్.కమ్లి,పుసులూరి శ్రీనివాసరావు,మైనార్టీ పెద్దలు సయ్యద్ ఆలీ,నాయకులు పొట్రు కిరణ్ ,కొరకొప్పు ప్రసాద్,ఉబ్బన వెంకటరత్నం,చారుగుండ్ల సందీప్, ఏఎంసి మాజీ డైరెక్టర్ కట్టా అర్జప్ప, భూక్యా కృష్ణ,సోషల్ మీడియా ప్రతినిదులు కిరణ్ ,ఇర్ఫాన్,మాజీ జెడ్పీటీసీ జర్పుల లీలావతి , పెద్దబోయిన నారాయణరావు, ఎస్సీ సెల్ మండల నాయకులు బొక్కా వేంకటేశ్వర్లు,కటికలపూడి కళ్యాణ్ కిషోర్,కర్నాటి సాంబ శివారెడ్డి, బి.వి .మాజీ వార్డు సభ్యులు దార్ల నరసింహారావు, ఖమ్మంపాటి రమేష్,గుండ్ల కోటేశ్వరరావు,మౌర్య,మోర్తాల పిచ్చిరెడ్డి,మాధవరెడ్డి,ఖమ్మంపాటి బాలస్వామి,మంచాల బుడ్డయ్య , జహీర్,ఫిరోజ్,పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ వాలీబాల్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక..

**తల్లాడ, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి న్యూస్):**
తల్లాడ మండల కేంద్రంలో వాలీబాల్ క్లబ్ నూతన అధ్యక్షుని ఎన్నిక మంగళవారం స్థానిక గుంటుపల్లి శ్యాం ప్రసాద్ మామిడి తోటలో ఘనంగా జరిగింది.ఈ ఎన్నిక ప్రక్రియ రాష్ట్ర వాలీబాల్ ప్లేయర్ నరాల గోపాల్ రెడ్డి, తల్లాడ మండల వాలీబాల్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు జీవిఆర్ నేతృత్వంలో జరిగింది.ఈ నేపథ్యంలో క్లబ్ సభ్యులు మాట్లాడుతూ సీనియర్ వాలీబాల్ ప్లేయర్, అందరితో కలిసిమెలిసి ఉండే వ్యక్తి ధరావత్ కృష్ణను ఏకీగ్రీవంగా ఎన్నిక చేశారు.ఈ ఎన్నికను రాష్ట్రస్థాయి వాలీబాల్ ప్లేయర్ గోపాల్ రెడ్డి,ఆ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు జీవిఆర్ ఆమోదించారు. అనంతరం పెద్దలు గోపాల్ రెడ్డి,జీవిఆర్ మాట్లాడుతూ ఆటలు అనేవి మానసిక ఉల్లాసానికి,దేహ దారుఢ్యతను సమతుల్యం చేస్తాయని.కాబట్టి ప్రతి ఒక్కరు ప్లే గ్రౌండ్ లో సామరస్యతతో,సమతా భావంతో మెలగాలని ఒకరికొకరు స్నేహ సంబంధాలను మరింత పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు..అనంతరం నూతనంగా అధ్యక్షుడుగా ఎంపికైన ధరావత్ కృష్ణను,వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్ ను, క్లబ్ గవర్నర్ జీవిఆర్,గోపాల్ రెడ్డి మరియు క్లబ్ మిత్ర బృందం శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు.



ఈ కార్యక్రమంలో తల్లాడ మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ యూసుఫ్, పెద్దలు ఈలప్రోలు చిన్న కోటయ్య,కానిస్టేబుల్స్ రవి,బాలాజీ,గుడిపల్లి రాంబాబు,ప్లేయర్స్ రోటో, సంపత్,వినోద్, రామారావు,అరుణ్,కృష్ణ, నాగ,మనోజ్, సత్యనారాయణ,చక్రి, అరుణ్,పుల్లారావు, యాసీన్ భాష,( దాదా) ఇజ్జరపూడి చింటూ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

**కారేపల్లి, ఫిబ్రవరి 11,ప్రజా జ్యోతి:**
సింగరేణి మండల పరిధిలోని వెంకటియా తండా గ్రామంలో పేద కుటుంబంలలో ఏ సమస్య వచ్చినా మేమున్నామంటూ భరోసా కల్పించి అండగా ఉంటున్న గ్రామ యువ నాయకులకు పలువురు అభినందిస్తున్నారు. ఇప్పటికే గ్రామంలో అనేక పేద కుటుంబాలకు చేయూతనందించి గ్రామస్థుల మన్ననలు పొందుతున్నారు. వెంకటియ్య తండ గ్రామానికి చెందిన నిరుపేద మహిళ భూక్య విజయ ఇటీవల ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందారు. గ్రామ యువ నాయకులు ఆనవాయితీగా చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా మంగళవారం మృతురాలి కుటుంబానికి బియ్యం వితరణగా అందించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ భగవాన్ లాల్, బానోత్ బాలునాయక్, గుగులోత్ బాబులాల్, బానోత్ భాస్కర్ నాయక్, మాలోత్ శోభన్ బాబు, జర్పుల జగన్ నాయక్, ఇస్లావత్ కృష్ణ నాయక్, బానోత్ ప్రేమ్ కుమార్, ఆంగోత్ కుమార్ నాయక్, మోహన్, చంటి, ఇంద్రజిత్ తదితరులు పాల్గొన్నారు.



## కూరాకులమల్లేష్‌ని పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి**
మంగళవారం ఖమ్మం శ్రీనివాస్ నగర్ కి చెందిన కురాకుల.మల్లేష్ ఇటీవల బైక్ యాక్సిడెంట్ కు గురై ఖమ్మం మమత హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ వెంటనే మమత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. కుటుంబానికి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,కొక్కు రాజు,సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## వాడిన వంట నూనెను బయో డీజిల్‌గా రీసైక్లింగ్ కు ప్రోత్సహిద్దాం

-ప్రజా ఆరోగ్యంపై దృష్టి సారిద్దాం
-నగరంలో రెస్టారెంట్ల పై అవగాహన
- ఈకోనోవా ఎనర్జీ సదస్సులో ఫుడ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
నగరంలోని ప్రజారోగ్యంపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆర్ కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు, మంగళవారం నగరంలోని ప్రముఖ రెస్టారెంట్ల యజమానులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఈకో నోవా ఎనర్జీ నిర్వాహకులు కొండా సాయినాథ్ అధ్యక్షత వహించారు, ముఖ్య అతిథిగా విచ్చేసిన ముఖ్య అతిథిగా విచ్చేసిన కిరణ్ కుమార్ మాట్లాడుతూ ,వంటనూనెను బయో డీజిల్ గా మార్చటానికి సురక్షితంగా ఉంటుందని వివరించారు, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రారంభించిన రూకో ద్వారా బయో డీజిల్ గా సేకరించడంతోపాటు ఆరోగ్య ప్రమాదాలను తగ్గించవచ్చని క్యాన్సర్ మతిమరుపు వ్యాధులను తగ్గించవచ్చని సూచనలు చేశారు , ఖమ్మం నగరంలోని అన్ని రెస్టారెంట్ల నిర్వాహకులు రోడ్ల వెంబడి రహదారుల వెంట వివిధ వ్యాపారాలు చేసుకొని వినియోగిస్తున్న వాడిన నూనెను వృధాగా పారబోయి వద్దని వివరించారు, ఒకసారి వాడిన నూనెను తిరిగి మరల వంటలకు ఉపయోగించడం వల్ల ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని సలహా ఇచ్చారు, ప్రజా ఆరోగ్యమే ధ్యేయంగా రెస్టారెంట్లో వ్యర్థ నూనెను ప్రజల జీవితాలతో చెలగాట మాడదమే కాకుండా ఆరోగ్య సైతం దెబ్బతింటాయని గుర్తు చేశారు, పర్యావరణ కాలుష్యం ప్రమాదంలో పడకుండా ప్రజల్లో చైతన్య తీసుకురావాల్సిన ఆవశ్యకతను వివరించారు ,అతిథులను ఈ సందర్భంగా నిర్వాహకులు కొండా సాయినాథ్ వేదికపై ఆహ్వానించి సన్మానించారు ఈ సదస్సులో శిక్షణ సేఫ్టీ అధికారి శరత్ కుమార్ పోలాస్ యజమాని పోలా శ్రీనివాసరావు రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామారావు రెస్టారెంట్ యజమానులు నరసింహారావు సిబ్బంది దీక్షిత్ రవితేజ వర్మ వివేక్ ప్రీతం మధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాహితి జూనియర్ కళాశాల 9వ వార్షికోత్సవ వేడుకలు






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్థానిక బురాన్ పురంలోని సాహితి జూనియర్ కాలేజి 9వ వార్షికోత్సవం శనివారం ఐ ఎం ఎ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ముఖ్య అతిధిగా ఖమ్మం డి.ఐ.ఇ.ఓ కే.రవిబాబు, మెంటెర్ సింహచలం ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపాల్ వెంకన్న స్వాగతోపన్యాసంతో విద్యాసంవత్సరంలో సాధించిన ప్రగతి నివేదికను సమర్పించారు. కె.రవిబాబు మాట్లాడుతూ విద్యతో పాటు నైతిక విలువలు బోధించాలని, చదువు తో పాటు క్రీడలు, ఇతర రంగాలలో కూడా ప్రావీణ్యం కల్పించి ఉత్తమములుగా తయారు చేయటానికి లెక్ష రర్స్, యాజమాన్యం పాటుపడాలని, సాంకేతిక రంగంలో వస్తున్నా విప్లవత్మాకమైన మార్పులకు అనుగుణముగా అదునాతన పద్ధతులను అవలంభించి విద్యా బుద్ధులు నేర్పాలి అని చూచించారు. విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిస కావద్దని మంచి భవిష్యత్ ను ఆగం చేసుకోవద్దని, విద్యా ర్థులందరు ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు కృషి చేయాలనీ, చదువు తో పాటు తమలో దాగి ఉన్న ప్రతిభను చూపాలని తల్లిదండ్రులను మోసం చేయద్దు. కష్టాలను తీర్చటం కోసం కృషి చేయాలి. అనుకున్న లక్ష్యాల సాదన కోసం కృషి చేయాలని,మొబైల్ ఫోన్ అనే మహామరి నుండి బయటకు రావాలి. బండి నడిపేటప్పుడు జాగ్రతలు తీసుకోవాలని కష్టపడి ఇష్టంతో చదవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అతిధి చేతులమీదుగా మేమోంటో లను బహుకరించటం జరిగింది. కాలేజీలో సీనియర్ వాణిజ్య శాస్త్రం లెక్చరర్ అయిన పద్మారావును అదిదుల చేతులమీదగా సన్మానించటంజరిగింది ఈ కార్యక్రమంలో చైర్మన్ నాగేశ్వరరావు, సెక్రటరిఅండ్ కరీస్పాండెంట్ శ్రీనివాస రావు, ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ కొండె వెంకన్న, డైరెక్టర్ తిరుపతయ్య, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలి

### -ఎమ్మెల్సీ, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు.

**కారేపల్లి, ఫిబ్రవరి 11,ప్రజా జ్యోతి:**

ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలని ఎమ్మెల్సీ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు అన్నారు.సింగరేణి మండల పరిధిలోని కొత్త తండా గ్రామంలో గత ఏడాది నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవాన్ని మంగళవారం గ్రామస్తులంతా కలిసి ఘనంగా నిర్వహించారు.ప్రముఖ పురోహితుడు సురేష్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ వార్షికోత్సవ పూజలకు ఎమ్మెల్సీ తాత మధు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా గ్రామానికి చేరుకున్న తాత మధుకు స్థానిక మహిళలు బోనాలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం గ్రామస్తులతో కలిసి ఊరేగింపులో ఎమ్మెల్సీ కాలినడకగా వెళ్లారు.నిర్వాహణ కమిటీ సభ్యుడు, సొసైటీ వైస్ చైర్మన్ దారావత్ మంగీలాల్-అచ్చమ్మ దంపతులు ఎమ్మెల్సీ తాత మధు తోపాటు అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తోటకూరి పిచ్చయ్య,ముత్యాల వెంకట అప్పారావు,ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ,మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు,సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య,నాయకులు బానోత్ దేవ్లా నాయక్,అడప పుల్లారావు,ధరావత్ పాండ్యా నాయక్,చాగంటి కోటయ్య, మండిపూడి కోటి,మాజీ ఎంపీటీసీ ధరావత్ అచ్చమ్మ,నిర్వహణ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు భూక్య బాలాజీ,అజ్మీర శంకర్, బాదావత్ రాందాస్,తేజావత్ సంతు, బాధావత్ శ్రీను,రమేష్,అజ్మీర సక్రు, మాలోతు మోహన్ తదితరులు పాల్గొన్నారు.





# అంగరంగ వైభవంగా మాలదారుల ఇరుముడి.



**కారేపల్లి,ఫిబ్రవరి 11,ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల పరిధిలోని భీక్యాతండా గ్రామ సమీపంలో గల తిరుపతమ్మ దేవాలయ ప్రాంగణంలో తిరుపతమ్మ-గోపయ్య కళ్యాణ మహోత్సవ వేడుకలను ఆలయ ధర్మకర్త అజ్మీర కృష్ణ-హరిప దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుపతమ్మ మాలాదారుల ఇరుముడి కార్యక్రమంను వైభవంగా ఏర్పాటు చేశారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.స్వామివారి కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ నాయకులు బానోత్ రాంమ్మూర్తి నాయక్,బానోత్ హీరలాల్ నాయక్,గుగులోతు బీముడు,బానోతు రాములు తదితరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# రాష్ట్రస్థాయిలో బాలభారతి విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపు..

### జనరల్ నాలెడ్జ్ పోటీల్లో ప్రథమ స్థానం..






**తల్లాడ, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి న్యూస్):**

హైదరాబాద్, 10 ఫిబ్రవరి 2025 అక్షర నిర్మాణ ఫౌండేషన్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి మహామేధాలి సాధారణ జ్ఞాన (జీకే) పోటీలో బాల భారతి విద్యాలయం విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి ప్రథమ, ద్వితీయ, తృతీయలి స్థానాలు సాధించారు. ఈ పోటీ రవీంద్ర భారతి, హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది.ఈ పోటీలో ఎన్. లక్ష్మీ శ్రీజ రాష్ట్ర స్థాయి 1వ ర్యాంక్, సుధా అవినాష్ 2వ ర్యాంక్, సుంకర పూజిత 3వ ర్యాంక్‌లి సాధించి విద్యాలయానికి గొప్ప గౌరవాన్ని తీసుకువచ్చారు.విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ మండల విద్యాధికారి ఎన్. దామోదర్ ప్రసాద్,పాఠశాల సంచాలకులు కోటగిరి ప్రవీణ్, డైరెక్టర్ శ్రావణి, కేఎస్ఎం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తాళ్లూరి రామరావు, ఇన్‌చార్జ్ యాచమనేని శశాంక్ అభినందనలు తెలిపారు. వారు విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉత్తమంగా ఉండాలని ఆకాంక్షించారు.

# దొడ్డి కొమరయ్య ఆశయాలను కొనసాగిస్తాం

### కాకరవాయి గ్రామంలో ఏప్రిల్ 3న దొడ్డి కొమరయ్య విగ్రహ ప్రతిష్టాపన

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 10, ప్రజా జ్యోతి :**

భూమికోసం భుక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన మహొత్తర వీర తెలంగాణ సాయుధ పోరాటం లో అసువులు బాసిన అమరజీవి దొడ్డి కొమరయ్య ఆశయాలు కొనసాగిస్తామని పలువురు వక్తలు పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని కాకరవాయి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య విగ్రహ సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ నిజాం పాలనకు వ్యతిరేకంగా ముందుండి పోరాడిన దొడ్డి కొమరయ్యను నిజాం సైన్యాలు నిర్దాక్షిణంగా తుపాకి తూటాలతో కాల్చి చంపేశారని ఆయన ఆశ సాధన కోసం నేటి యువతీ యువకులు ముందుండి పని చేసినప్పుడే ఆయన ఆశయం నెరవేరుతుందని వారు తెలిపారు ఈ సందర్భంగా కాకరవాయి గ్రామంలో దొడ్డి కొమరయ్య విగ్రహ ప్రతిష్టాపన ఏప్రిల్ మూడో తేదీన జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బోర లింగయ్య, గుండెబోయిన గంగరాజు, వీరబోయిన నాగయ్య, గుండాల ఎల్లయ్య, వీరబోయిన వెంకన్న, గుండాల వెంకన్న, వీరబోయిన దేవేందర్, గుండెబోయిన వీరయ్య, గుండాల లింగయ్య, వీరబోయిన దేవలింగం, వీరబోయిన గంగయ్య, బోరా ఎలమంచి, గుండెబోయిన రవి, వీరబోయిన గంగరాజు, గుండాల గంగరాజు, కాకరవాయి యాదవ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ పారిశుధ్యమే ప్రధాన లక్ష్యం -కమిషనర్ నరసింహ.



**సత్తుపల్లి ఫిబ్రవరి11 ప్రజా జ్యోతి.**
పట్టణ పారిశుధ్యమే ప్రధాన లక్ష్యంగా కమిషనర్ నరసింహ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని 5,7 వార్డులలో డ్రైనేజీ పూడికతీత, పిచ్చి మొక్కలు తొలగించడం,బ్లీచింగ్ చల్లించడం వంటి కార్యక్రమాలను మొదలు పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీని,వార్డులను పరిశుభ్రంగా ఉంచి ప్రజలకు ఆరోగ్యంగా ఉండేందుకు పట్టణం మొత్తం పరిశుద్ధ కార్యక్రమాన్ని చేపట్టినామని అన్నారు. వార్డు ప్రజలు కూడా తడి చెత్త,పొడి చెత్త వేరు చేసి పంచాయతీ ట్రాక్టర్ల లో వేపించాలని, పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ బి రాధాకృష్ణ, సూపర్వైజర్లు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాత అంబులెన్స్ స్థానంలో కొత్త అంబులెన్స్ సర్దుబాటు

### కొత్త అంబులెన్స్ పరికరాలను పరిశీలించిన డిస్టిక్ కోఆర్డినేటర్ దుర్గా ప్రసాద్



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 11, ప్రజాజ్యోతి :**
తిరుమలాయపాలెం మండలం నందు విస్తృతంగా ఎన్నో సంవత్సరాల నుంచి అత్యవసర సేవలందిస్తున్న108 అంబులెన్స్ పాతది కాగా దాని స్థానంలో మరియొక కొత్త అంబులెన్స్ ను సర్దుబాటు చేయడం జరిగింది. ఈ యొక్క సర్వీస్ లో ఉన్న పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో అని డిస్టిక్ కోఆర్డినేటర్ అయిన దుర్గా ప్రసాద్ సందర్శించి పరికరాల యొక్క పనితీరును గమనించడం జరిగింది. ఈ యొక్క సర్వీస్ ను ఇలాగే కొనసాగిస్తూ తిరుమలాయపాలెం మండలంలో ఎలాంటి అత్యవసర సర్వీస్ కైనా మనం ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించి అనేకమంది ప్రాణాలను కాపాడడంలో ముందుండాలని సూచించడం జరిగింది. ఇంతవరకు 108 అంబులెన్స్ ద్వారా ఎన్నో కాన్పులను జరిగించడము, పాము కాటు, తేలుకాటు రోడ్డు ప్రమాద సేవలను గురించి ప్రశంసించడం జరిగింది. ఇందులో సిబ్బంది ఈఎంటిలు కృష్ణయ్య, నానయ్య. పైలెట్లు వీరయ్య, సక్రు పాల్గొనడం జరిగింది.

## మిస్ట్ కళాశాలకు బెస్ట్ పెర్ఫామెన్స్ అవార్డ్.

**సత్తుపల్లి ఫిబ్రవరి11 ప్రజా జ్యోతి.**
మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలకు బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డును సిస్కో నెట్వర్కింగ్ అకాడమీ, టాస్క్ 2025 సంవత్సరానికి గాను సంయుక్తంగా నిర్వహించి,కళాశాలకు బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు ను అందజేశారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళాశాలలో చదివే విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నామని, విద్యార్థులకు ప్లేస్మెంట్స్ కూడా అత్యధికంగా మా కళాశాలకే దక్కినాయని, విద్యార్థులకు స్కిల్స్ అభివృద్ధికి సిస్కో సర్టిఫికెట్ కోర్స్ నేర్పించేస్తున్నామని అన్నారు. అదేవిధంగా సి ఎస్ సి విభాగంలో అధ్యాపకులుగా పనిచేస్తున్న మేడా వెంకటేశ్వరరావు బెస్ట్ ఇన్స్ట్రక్టర్ అవార్డు రావడం ఆనందంగా ఉందని అన్నారు. ఇంతటి అవార్డు వచ్చినందుకు కళాశాల ప్రిన్సిపల్ ను ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, ప్లేస్మెంట్ సెల్ కోఆర్డినేటర్ టి రాఘవ రాజు, మరియు వివిధ విభాగాల అధిపతులు,కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావులు అభినందించారు.




# దివ్యాంగుల సంక్షేమమే ఐసీడీఎస్ లక్ష్యం

### డిడబ్ల్యుఓ కీసర రాంగోపాల్ రెడ్డి.

**సత్తుపల్లిఫిబ్రవరి11ప్రజా జ్యోతి.**
దివ్యాంగుల సంక్షేమం అభివృద్ధి ఐసిడిఎస్ లక్ష్యం అని జిల్లా సంక్షేమ శాఖ అధికారి కీసర రామ్ గోపాల్ రెడ్డి అన్నారు.జిల్లా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సత్తుపల్లి ప్రభుత్వ బాలికొన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన నియోజకవర్గస్థాయి దివ్యాంగుల అంగవైకల్యాన్ని పరీక్షించి కృత్రిమ అవయవాలు తయారు చేయించి,అందించే శిబిరంలో రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గ కేంద్రాల్లో సోమవారం నుంచి శుక్రవారం వరకు ఐదు రోజులు శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో అలిమ్ కో సంస్థ నిపుణుల సహకారంతో క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ముందస్తు ప్రచారం నిర్వహించామన్నారు. దివ్యాంగులు , గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సేవలందించడమే స్త్రీ శిశు సంక్షేమ,వికలాంగుల,వయోవృద్ధుల శాఖ లక్ష్యంగా పనిచేస్తుందన్నారు..అంగవైకల్యం 80 శాతంతో నమోదు చేసిన సదరన్ క్యాంపులో ఇచ్చిన ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రములను పరిశీలించి అవసరమైన పరికరాలు గుర్తించి కొలతలు తీసుకొని నమోదు చేశామన్నారు. అవసరమైన వారికి కృత్రిమ కాళ్లు, చేతులు తయారు చేసేందుకు కొలతలు తీసుకున్నామని, ఆర్టిఫిషియల్ ఐటమ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాదు వారిచే తయారు చేయించి అందిస్తామన్నారు. వినికిడి లోపం ఉన్నవారికి వినికిడి యంత్రాలు, చేతి కర్రలు, వాకర్స్ బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లు తదితర




పరికరాలుఅందించనున్నట్లు తెలిపారు. దివ్యాంగుల అంగవైకల్యాన్ని గుర్తించిన అర్హులైన లబ్ధిదారులందరికీ ఏప్రిల్ నెలలో నియోజకవర్గ కేంద్రాలలో శిబిరాన్ని ఏర్పాటు చేసి అందిస్తామన్నారు. 250 మంది దివ్యాంగులు సీనియర్ సిటిజన్స్ హాజరయ్యారు. అడిప్ పథకం కింద 140 మంది అర్హులైన వికలాంగుల లబ్ధిదారులకు సుమారు 48 లక్షల విలువగల ఉపకరణాలు, రాష్ట్రీయ వయో శ్రీ పథకం కింద ఎంపికైన 45 మంది సీనియర్ సిటిజన్లకు సుమారు 7 లక్షల విలువ కలిగిన ఉపకరణాల కొరకు ఎంపికయ్యారన్నారు. క్యాంపుకు వచ్చిన వారికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి, పులిహోర, త్రాగునీరు ఏర్పాటు చేశారు. మున్సిపల్ కమిషనర్ నరసింహ,అలిమ్ కో సంస్థ ప్రతినిధులు ప్రసన్నకుమార్, శిబాశిష్ పట్నాయక్, రాజబాబు, ఏ సిడిపిఓ మేహరూన్నిసా బేగం, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సంధ్యారాణి,సుజాత, రజని గంగాజలం, మహాలక్ష్మి, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ ప్రసాదు, శిరీష, ఐసిడిఎస్ సిబ్బంది విజయ్, సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆర్థిక బలోపేతమైనప్పుడే నిజమైన అభివృద్ధి

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 10, ప్రజా జ్యోతి :**
తిరుమలయాపాలెం మండలం పిండిప్రోలులో స్థానిక సీపీఐ ఎమ్మెల్ మార్కిస్ట్ పార్టీ కార్యాలయం భవనంలోని మండలానికి చెందిన దివ్యాంగులకు ఎస్ ఆర్ డి ఎస్ ఎనేబుల్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వ్యాపార నైపుణ్య శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ ఆర్ డి ఎస్ డైరెక్టర్ గద్దం రాంబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలంలో దివ్యాంగులకు శిక్షణ ఇచ్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం కృషి చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్బిఐ ఆర్ఎస్ఈటిఐ డైరెక్టర్ చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలంలో పది రోజులు దివ్యాంగులకు వ్యాపార నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వడం జరిగింది తదనంతరం వీరందరికీ రుణాల కొరకు వారి యొక్క అప్లికేషన్లను బ్యాంకులకు సిఫారస్ చేయడం జరుగుతుంది వారి యొక్క అర్హతలను బట్టి అవకాశం ఉన్నవారికి రుణాలు కూడా లభిస్తాయని తెలిపారు శిక్షణలో పాల్గొన్న దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా సిబియన్ ఫౌండేషన్ అధ్యక్షులు చందు అగస్టీ పాల్గొని మాట్లాడుతూ మండలంలోని దివ్యాంగులందరూ ఆర్థికంగా బలోపేతం అవ్వాలని అందుకు మా యొక్క సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు, నేను ప్రత్యేకంగా దివ్యాంగులకు వారి సమస్యలు పరిష్కారానికి ప్రథమ స్థానాన్ని ఇస్తామన్నారు దివ్యాంగులు ఆర్థికంగా బలోపేతం అవ్వడానికి మా వంతు కృషి మేము చేస్తాము అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఎనేబుల్ ఇండియా తెలంగాణ స్టేట్ మేనేజర్ కొత్త మల్లికార్జున్ పాల్గొని మాట్లాడుతూ ఇండియా నుండి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో దివ్యాంగులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి వ్యాపార అభివృద్ధి శిక్షణలు ఇస్తున్నాము దానిలో భాగంగా నేలకొండపల్లి మండలంలో 35 మంది దివ్యాంగులకు శిక్షణ ఇచ్చి వారిని




నైపుణ్యాభివృద్ధి పరులుగా తీర్చిదిద్దడం జరిగింది అని తెలిపారు వారికి మా యొక్క ఎనేబుల్ ఇండియా నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎమ్మెల్ మార్కిస్ట్ పార్టీ జిల్లా నాయకులు నాగేశ్వరావు పాల్గొని మాట్లాడుతూ తిరుమలాయపాలెం లోనే దివ్యాంగులకు సహాయ సహకారాలు దివ్యాంగులకు ఎప్పుడూ ఉంటాయి అని తెలిపారు. టి డి జె ఎ సి అధ్యక్షులు పీవీ చలమయ్య పాల్గొని మాట్లాడుతూ వారి సొసైటీ నుండి దివ్యాంగులకు అవసరమైన సహాయాన్ని ఎప్పుడు సంప్రదించిన అందిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నాము దానిలో భాగంగా ముఖ్యంగా దివ్యాంగులకు చేయూతని అందించడంలో ముందుంటామన్నారు
అలాగే తిరుమలాయపాలెం మండలం దివ్యాంగుల అధ్యక్షులు వినోద్ కుమార్ తీసుకున్న దివ్యాంగులకు వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవడానికి వారి సహాయ సహకారాలు అందిస్తామన్నారుఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ డి ఎస్ ప్రతినిధి ధరావత్ జానకి సాయి కిరణ్ , మాధవి, సైదాబీ, రామకృష్ణ, స్వరూప, ఎనేబుల్ కమిటీ ప్రతినిధులు దివ్యాంగులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన పిండిప్రోలు గ్రామస్తులు

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 10, ప్రజా జ్యోతి :**
ఎన్నో ఏళ్లుగా స్మశాన వాటికకు రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పిండిప్రోలు గ్రామస్తులకు స్మశాన వాటిక కు సీసీ రోడ్డుకు మంజూరు చేసిన రాష్ట్ర రెవెన్యూ శాఖ గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన పిండిప్రోలు గ్రామస్తులు మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామ శివారు స్మశాన వాటికకు చాల సంవత్సరాల నుండి అటువైపు వెళ్ళటానికి రోడ్లు సరిగా లేక స్మశాన వాటికకు వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతూ ఉండగా ఇట్టి విషయమే పిండిప్రోలు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళగా మంత్రి స్పందించి నూతన సిసి రోడ్లు సాంక్షన్ చేపించటం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రుణపడి ఉంటామని మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ తాత బిక్షమయ్య, రావూరి యాకూబ్ రావ్, చామకూరి శ్రీనివాస్, దొడ్డ గురవయ్య, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు దూదిమెట్ల వెంకట్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# అభివృద్ధి నిరూపించటానికి బహిరంగ చర్చకు సిద్ధమా ?

## బిఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరిన ఎమ్మెల్యే మట్టా రాగమయి.



**సత్తుపల్లి ఫిబ్రవరి11 ప్రజా జ్యోతి.**

కాంగ్రెస్ పార్టీ పాలన ఏర్పడి 14 నెలలు అయినా ప్రజలకు అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందించినా,అందించలటటేదని బిఆర్ఎస్ నాయకులు రాజీనామా చేయాలని మంత్రులను విమర్శిస్తుంటే చూస్తూ ఊరుకోము అని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మంగళవారం కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 14 నెలల్లో ఎంతో అభివృద్ధి చేసిందని,పార్టీతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అందరికీ అందిస్తున్నామని,ఉచిత బస్సు,గృహ జ్యోతి,రేషన్ కార్డు,రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 500 రూపాయలకు గ్యాస్, రైతులకు బోనస్,రైతు రుణమాఫీ వంటి బృహత్తర సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో ముందుకు సాగిపోతుంది,మోసం చేశారు అనటానికి నోరు ఎలా వచ్చింది మీకు,ఇలాంటి సంక్షేమ పథకాలు కళ్ళకు కనిపించడం లేదా అని అన్నారు. 10 సంవత్సరాలు పరిపాలన చేసిన మీరే అభివృద్ధి చేయలేదని కేవలం 14 నెలల కాలంలోనే ఇచ్చిన మ్యానిఫెస్టోలో ఉన్న వాటిని అమలు చేసుకుంటూ వస్తున్నామని, గత పది సంవత్సరాల క్రితం నుంచి మీరు చేసిన అప్పులను తీర్చుకుంటూ, ప్రజలకు ఎటువంటి లోటు రాకుండా అభివృద్ధికి కుంటు పడకుండా రాష్ట్రాన్ని ముందంజలో నడిపిస్తున్నామన్నారు. అభివృద్ధి అనేది లేకుంటే బహిరంగ చర్చకు ఎక్కడైనా సిద్ధమే అని బిఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడు మోసం చేయదని, గతంలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చింది,కాంగ్రెస్ ప్రస్తుతం ఇచ్చేది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అని,మీరు ఎన్ని ఇండ్లు ఇచ్చారనేది ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. మోసంతో మీ కుటుంబం ఉందని,ఏనాడు అసెంబ్లీకి వచ్చిన దాఖలాలు లేవని,ఉచితంగా ప్రభుత్వ జీతం తీసుకుని కనీసం నియోజకవర్గం కూడా తిరగలేని స స్థితి మీదని అన్నారు. మొదట్లో మీ పార్టీ పెట్టినప్పుడు మేము పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీలో జాయిన్ అయి ఎంతో ఉన్నత స్థితికి తీసుకొస్తే మాకు ఇచ్చిన హామీ ఏంటి,మీరు చేసింది ఏంటి ఒక్కసారి పరిశీలించుకోవాలని అన్నారు. మోసం గురించి మాట్లాడేటప్పుడు ఒక్కసారి ఆలోచించండి అని తెలియజేశారు. రెసిడెన్షియల్ హాస్టల్ మొదలుపెట్టారు కానీ దానికి సొంత భవనాలు లేక అద్దెలు కట్టలేక మీకు అనుకూలమైన వారికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి అప్పజెప్పారు. అతన్నే ఇప్పుడు పార్టీలోకి తీసుకున్నారు మీరు చేసింది మోసం కాదా అని అన్నారు. గత పది సంవత్సరాల్లో హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలు మిస్ చార్జీలు పెంచిన దాఖలాలే లేవని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాస్మోటిక్ చార్జీలు 200% డైట్ చార్జీలు 40% పెంచి చూపించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందని అన్నారు. 200 కోట్లు రూపాయలతో నియోజకవర్గంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ని త్వరలో శంకుస్థాపన చేస్తామని అన్నారు. అబద్ధం విష ప్రచారాలు చేస్తే ఊరుకోమని సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,రెవిన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారికి మేమంతా అండగా ఉండి,అభివృద్ధి పదం వైపు ముందుకు సాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, గాదె చెన్నారావు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మట్టా చెన్నారావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి,మానుకోట ప్రసాద్,రఫీ,కమల్ పాషా, గండ్ర విజయ సారధి రెడ్డి, యూనిస్,దూదిపాల రాంబాబు,తోట సుజలా రాణి,కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా మల్లెల సతీష్



**పెనుబల్లి, ఫిబ్రవరి 11, ప్రజాజ్యోతి:**

పెనుబల్లి మండలం ఫోటో మరియు వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులుగా గత ఆరు సంవత్సరాలుగా ఉన్న మల్లెల సతీష్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. సోమవారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో నూతనంగా ఎన్నుకోబడిన ఖమ్మం జిల్లా ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్యానల్ యొక్క ప్రమాణ స్వీకారోత్సవం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులుగా మారగాని వెంకట్ గౌడ్, కార్యదర్శి గా కనకారావు, కోశాధికారి గా తిరుపతి రావు అదేవిధంగా జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా పెనుబల్లి మండలంలో మూడు పర్యాయాలు అధ్యక్షులుగా కొనసాగి నాలుగోసారి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికవటం జరిగినది. ఈ ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్, ఖమ్మం టౌన్ మేయర్ నీరజా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సతీష్ మాట్లాడుతూ పెనుబల్లి మండల యూనియన్ నుంచి జిల్లా ఉపాధ్యక్షులుగా తనను ఎన్నుకున్నందుకు జిల్లా కమిటీ వారికి మరియు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా తనకు సహకరించిన పెనుబల్లి మండల తోటి యూనియన్ సభ్యులకు మిత్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. గత మూడు పర్యాయాలు కూడా తన ప్యానల్ కు మన మండల సభ్యులు అందరూ కూడా మంచిగా సపోర్ట్ చేశారని వారందరికీ కూడా పేరుపేరునా నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని అన్నారు. అలాగే ఖమ్మం జిల్లాలో మారగాని వెంకట్ గౌడ్ అధ్యక్షులుగా గెలవడానికి సహకరించిన ఫోటోగ్రాఫర్ మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర



ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు హుస్సేన్, రాష్ట్ర సలహాదారులు వేముల నరసింహారావు, జిల్లా మాజీ అధ్యక్షులు వేములూరి నాగరాజు, ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్ రఘు, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గోదా శ్రీనివాసరావు, మండల కార్యదర్శి చాట్ల వీరభద్రం, కోశాధికారి పెద్దప్రోలు వరప్రసాద్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు మల్లెల రాంబాబు, వత్సవాయి కనకాచారి, గుజ్జ హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# పేషంట్ కేర్, శానిటేషన్, స్వీపర్లకు వెంటనే జీతాలు చెల్లించాలి

**ఈనెల 19న టీవీ విపి కమీషనర్ కార్యాలయం ముట్టడి.**
**ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు.**




**తిరుమలయపాలెం, ఫిబ్రవరి 10, ప్రజా జ్యోతి :**

తెలంగాణ వైద్య విధాన పరిషత్ లో పనిచేస్తున్న పేషంట్ కేర్, శానిటేషన్, స్వీపర్లకు ఈనెల 18వ తేదీ వరకు జీతాలు చెల్లించకపోతే ఏఐటియుసి ఆధ్వర్యంలో హైదరాబాదులోని టీవీ విపి కమిషనర్ రేట్ ముట్టడి చేస్తామని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు హెచ్చరించారు. గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను విడుదల చేయాలని తిరుమలాయపాలెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఎదురుగా పేషంట్ కేర్ శానిటేషన్ స్వీపర్లతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 21వ తేదీన పెండింగ్ లో ఉన్న జీతాలను చెల్లించాలని టీవీ విపి కమీషనర్ కు రాష్ట్ర నాయకత్వం కలిసి విన్నవించింది అన్నారు. విన్నవించిన తర్వాత కూడా ప్రభుత్వంలో కానీ ఉన్నత అధికారులు కానీ ఎటువంటి చలనం రాలేదన్నారు. ప్రతినెల 1వ తేదీన జీతాలు ఇస్తున్నామని ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు సహా మీడియాలో సోషల్ మీడియాలో ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారని కొన్ని లక్షల మంది పనిచేసే కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు మాత్రం నెలలు నెలలు పెండింగ్లో ఉంచుతున్నారన్నారు. వాస్తవానికి తక్కువ శాలరీ ఉన్న వీరికి ప్రతినెలా శాలరీ వచ్చే విధంగా పాలసీ చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందన్నారు. కాంట్రాక్టర్లను ఒక నెల జీతమైనా ఇవ్వాలని అడగగా వారు తమకు ఏడు నెలలు గా బిల్లులు చెల్లించకపోవడంలేదని తమతో తెలియజేసినట్లు ఆయన తెలిపారు. ఈనెల 18 వరకు తెలంగాణ వైద్య విధాన పరిషత్తులో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని లేనియెడల ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 19వ తేదీన టీవీ విపి కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వేల్పుల కుమారి, పోలె బోయిన శ్రీను, బోడ జబ్బర్లాల్, కొమ్ము కవిత, లింగంపల్లి వసంత, ఉండేటి దివ్య, కొండమీది కళావతి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ నెట్ వినియోగంపై పూర్తి అవగాహన కల్గివుండాలి...

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఇంటర్ నెట్ వినియోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గివుండాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మజ అన్నారు. సోమవారం సురక్షిత ఇంటర్ నెట్ దినోత్సవం పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, సిబ్బందికి ఇంటర్ నెట్ వినియోగంపై చేపట్టిన వర్క్ షాప్ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి పాల్గొన్నారు. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటి మంత్రిత్వ శాఖ, ఐసియా ప్రాజెక్ట్ ద్వారా, యన్ఐసి, సీడాక్ కేంద్ర సంస్థల సహకారంతో సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా అన్ని జిల్లాల్లో సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై వర్క్ షాప్ నిర్వహించారని, ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో యన్ఐసి జిల్లా కేంద్రం అద్వర్యంలో సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా రెవెన్యూ అధికారిణి తెలిపారు. వర్క్ షాప్ లో భాగంగా యన్ఐసి అధికారులు డి.ఐ.ఓ. రాంప్రసాద్, డి.ఐ.ఏ. భిక్షు సురక్షిత ఇంటర్ నెట్ వినియోగం, సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా జాగ్రత్తలు తదితర అంశాలపై అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సురక్షిత ఇంటర్ నెట్ వినియోగంపై రూపొందించిన బ్రోచర్ ను జిల్లా రెవెన్యూ అధికారిణి ఆవిష్కరించారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

